సాక్షి పశ్చిమగోదావరి

శనివారం । 14 । అక్టోబర్ । 2023



కలెక్టర్‌ను కలిసిన ప్రిజన్స్ డీఐజీ

ఏలూరు (మెట్రో): గుంటూరు రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం.వరప్రసాద్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.



నేడు సప్తనదీ జలాభిషేకం

కాళ్ల: కాళ్లకూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఉదయం సప్తనదీ జలాభిషేకం నిర్వహించనున్నట్టు ఈఓ అరుణ్ కుమార్, చైర్మన్ వెంకట కృష్ణంరాజు తెలిపారు.



క్షీరారామంలో రుద్రహోమం

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు క్షీరారామ లింగేశ్వరస్వామి ఆలయంలో మాసశివరాత్రి సందర్భంగా రుద్రహోమం చేశారు. రాత్రి లీలాకల్యాణం, ముత్యాల పూజలు జరిగాయి.

న్యూస్‌రీల్

జైలుకెళ్లి చరిత్రలో నిలిచిన చంద్రబాబు

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కొట్టు

తాడేపల్లిగూడెం రూరల్: రాష్ట్రానికి 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసి, ప్రభుత్వ సొమ్మును కాజేసి జైలుకు వెళ్లిన వ్యక్తిగా చరిత్రలో చంద్రబాబు నిలిచిపోతాడని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఎద్దేవా చేశారు. శుక్రవారం రాత్రి పెదతాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. దొంగతనం చేస్తే దొంగే అవుతాడని, తప్పు చేస్తే రాజ్యాంగానికి ఎవరూ అతీతులు కారన్నారు. కేంద్ర ప్రభుత్వ నిఘా సంస్థ చంద్రబాబును దోషిగా నిర్ధారించిందన్నారు. ప్రజల సానుభూతి కోసం చంద్రబాబు పాకులాడితే ఏం జరిగిందో అందరికీ తెలుసన్నారు. ఇదిలా ఉంటే చంద్రబాబు ఆరు కిలోల బరువు తగ్గిపోయారని ఆయన సతీమణి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జైలుకు వెళ్లే సమయంలో చంద్రబాబు 66 కిలోలు ఉన్నాడని, తాజాగా జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్ అధికారికంగా 67 కిలోలు ఉన్నారని స్పష్టం చేశారన్నారు. జైలుకు వెళ్లే నాటికి, ప్రస్తుతానికి కిలో బరువు చంద్రబాబు పెరిగాడన్నారు. దీనిని బట్టి తెలుగుదేశం కుటుంబ సభ్యులంతా అబద్ధాలకు అలవాటు పడ్డారని స్పష్టమవుతుందని మంత్రి కొట్టు అన్నారు.

ఫైనల్స్‌కు ఫుట్‌బాల్ బాలికల జట్టు



ఏపీ అండర్-17 బాలికల ఫుట్‌బాల్ జట్టుతో ఎంపీ కోటగిరి శ్రీధర్

దెందులూరు: రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరుగుతున్న ఆల్ ఇండియా అండర్-17 బాలికల చాంపియన్‌షిప్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ బాలికల జట్టు ఫైనల్స్‌కు చేరుకుందని ఏపీ ఫుట్‌బాల్ టీమ్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ తెలిపారు. శుక్రవారం ఎంపీ కార్యాలయంలో విడుదల చేసిన ప్రకటనలో వివరాలు వెల్లడించారు. ఏపీ ఫుట్‌బాల్ బాలికల జట్టు జాతీయస్థాయి పోటీల్లో ఫైనల్స్‌కు చేరుకోవడం ప్రథమమని పేర్కొన్నారు. తాను ఫుట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఈ ఖ్యాతిని గడించడం ఆనందంగా ఉందని, క్రీడాకారులు, కోచ్‌లకు అభినందనలు తెలిపారు. జైపూర్‌లో ఈనెల 15న మధ్యాహ్నం 3 గంటలకు గోవా జట్టుతో రాష్ట్ర జట్టు ఫైనల్స్‌లో తలపడనుందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా సెమీస్‌లో యూపీ జట్టుపై ఏపీ జట్టు రెండు గోల్స్ తేడాతో విజయం సాధించింది.

జూడో జట్ల ఎంపిక



జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులు

ఏలూరు రూరల్: అన్నమయ్య జిల్లాలో ఈనెల 28, 29, 30 తేదీల్లో ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి జూడో పోటీలు జరుగనున్నాయని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి డి.రాజేంద్రప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఏలూరు నిర్వహించిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జూడో జట్ల ఎంపిక వివరాలు పేర్కొన్నారు. ఏలూరు ఇండోర్‌స్టేడియంలో ఉదయం 10 గంటలకు పోటీలు చేపట్టామని తెలిపారు. ప్రతిభ చాటిన వారిని అండర్-14, 17 విభాగాల బాలబాలికల జట్లకు ఎంపిక చేశామని పేర్కొన్నారు. వీరు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ఐ.రమేష్, రాజు పోటీలను పర్యవేక్షించారు.

వెబ్‌సైట్‌లో మెరిట్ జాబితా

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని సమగ్ర శిక్ష ప్రాజెక్టులో ఐఈఆర్‌పీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న వారి తాత్కాలిక మెరిట్ జాబితాను వెబ్‌సైట్‌లో ఉంచినట్లు అదనపు పథక సమన్వయకర్త, డీఈఓ పి.శ్యామ్‌సుందర్ ఓ ప్రకటనలో తెలిపారు. జాబితాపై అభ్యంతరాలుంటే నిరూపిత ధ్రువీకరణ పత్రాలను ఆదివారం సాయంత్రంలోపు ఏలూరు కార్యాలయంలోఅసిస్టెంట్ ఐఈ కో-ఆర్డినేటర్‌కు సమర్పించాలని సూచించారు.

మాకు ఇదేం ఖర్మ!

- మొక్కుబడిగా టీడీపీ దీక్షలు
- ఖర్చుతో సంబంధం లేదని ఏలూరులో చేతులెత్తేసిన ఇన్‌చార్జి
- పలు నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి
- ఉండి, పోలవరంలో కుమ్ములాటలు
- కలిసిరాని జనసేన నాయకులు
- శిబిరాలను ఎత్తివేస్తున్న పార్టీ శ్రేణులు



సాక్షి ప్రతినిధి, ఏలూరు: మాకు ఇదేం ఖర్మ.. చంద్రబాబు అరెస్టు అయిన రోజు నుంచి అసలైన కార్యకర్తలుగా మేము బాధపడ్డాం.. మా స్థాయిలో ఒకటి రెండు రోజులు సొంత డబ్బులుతో నిరసన కార్యక్రమాలు నిర్వహించాం.. ప్రతిరోజూ కార్యక్రమాలు నిర్వహించే స్థాయి మాకెక్కడ ఉంటుంది.. ఇది టీడీపీ కార్యకర్తల మనోగతం.. దీక్షలతో నాకు సంబంధం లేదు.. టెంట్ నుంచి జనాల వరకు మీరే డబ్బులు ఖర్చు పెట్టి చేయాలి.. రేపు ఏం జరుగుతుందో తెలియకుండా నేను ఎందుకు ఖర్చు పెడతాను.. ఇవి ఒక నియోజకవర్గ ఇన్‌చార్జి టీడీపీ కేడర్‌తో చెప్పిన మాటలు.. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో తెలుగుదేశం పార్టీ దీక్షలు జరుగుతున్న తీరిది. ఇన్‌చార్జే పట్టించుకోనప్పుడు మనకెందుకులే అని కేడర్ లైట్‌గా తీసుకోవడంతో ఏలూరుతో సహా అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ రిలే శిబిరాలు ఎత్తివేయడం చర్చనీయాంశంగా మారింది.

అగమ్యగోచరంగా..

జిల్లాలో తెలుగుదేశం పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పార్టీ అధినేత అరెస్టై జైలుకు వెళ్లిన క్రమంలో విడుదలయ్యే వరకు రోజూ 60 మందికి తక్కువ కాకుండా రిలే నిరాహార దీక్షలు నిర్వహించాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. ఈ క్రమంలో మొదట కొద్దిరోజులు మొక్కుబడిగా దీక్షలను అన్ని నియోజకవర్గాల్లో మొదలుపెట్టారు. ఇక ప్రస్తుత విషయానికి వస్తే ఏలూరు, దెందులూరు, తాడేపల్లిగూడెం, తణుకు, ఉంగుటూరు, నూజివీడు ఇలా ప్రధాన నియోకజవర్గాల్లో రిలే నిరాహార దీక్షలకు పార్టీ శ్రేణులు గుడ్‌బై చెప్పారు.

- దెందులూరు ఇన్‌చార్జి చింతమనేని ప్రభాకర్ భీమవరం అల్లర్ల కేసులో ఉండటంతో అప్పటినుంచి పరారీలో ఉంటూ నాలుగు రోజుల క్రితమే ముందస్తు బెయిల్‌పై జనజీవన స్రవంతిలోకి వచ్చారు. దీంతో దెందులూరులో పూర్తిగా పార్టీ కార్యక్రమాలు అటకెక్కాయి.
- చింతలపూడిలో దిక్కూమొక్కు లేకుండా ఎవరికి నచ్చిన రీతిలో వారు ఫొటో కోసం కార్యక్రమాల నిర్వహణకు పరిమితమయ్యారు.
- పోలవరం నియోజకవర్గానికి సంబంధించి కొయ్యలగూడెంలో రిలే దీక్షల శిబిరంలో ఇన్‌చార్జి బొరగం శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మొడి యం శ్రీనివాస్ మధ్య వర్గపోరు మరింత ముదిరి రెండు వర్గాలు గత నెల 26న బాహాబాహీకి దిగాయి. అప్పటి నుంచి దీక్షా శిబిరం పూర్తిగా వెలవెలబోయింది.
- ఉండి నియోజకవర్గంలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. ఎమ్మెల్యే మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు మధ్య విబేధాలు తారాస్థాయికి చేరడంతో వేర్వేరు క్యాంపులు ఏర్పాటుచేశారు.
- ఇక తాడేపల్లిగూడెం, భీమవరం, పాలకొల్లు, కైకలూరు, నూజివీడు నియోజకవర్గాల్లో పూర్తి మొక్కుబడిగా ఉదయం పూట గంట సమయానికే రిలే దీక్షలు పరిమితమయ్యాయి.

కలిసి రాని జనసేన నేతలు

ఉమ్మడి పశ్చిమలో జనసేన నేతలు టీడీపీ రిలే దీక్షలను, నిరసన కార్యక్రమాలను చాలా లైట్‌గా తీసుకున్నారు. పవన్‌కళ్యాణ్ జైలుకు వెళ్లి పరామర్శించి పొత్తు ప్రకటన చేసిన దగ్గర నుంచి టీడీపీ దీక్షలను పూర్తిగా పట్టించుకోవడం మానేశారు. ముఖ్యంగా తాడేపల్లిగూడెం, భీమవరం, ఏలూరుతో పాటు మిగిలిన నియోజకవర్గాల్లో జనసేన నేతలు కనీసం పది మంది కూడా మొక్కుబడిగా టీడీపీ కార్యక్రమాల్లో పాల్గొనని పరిస్థితి. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జులు జనసేన నేతలకు ఫోన్లు చేసి నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరుతున్నా ఎక్కడా పట్టించుకోని పరిస్థితే కనిపిస్తోంది.

మొక్కుబడిగా..

సాక్షి, భీమవరం: పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరంలో టీడీపీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు మొక్కుబడిగా సాగుతున్నాయి. రోజూ ఉదయం ఆర్భాటంగా దీక్షలు ప్రారంభిస్తున్నా మధ్యాహ్నం 12 గంటలకే కుర్చీలు ఖాళీ అవుతున్నాయి. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ నాయకులు గ్రూపులుగా విడిపోయారు. ప్రధానంగా భీమవరం, ఉండి, నరసాపురం, తణుకు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాల్లో నాయకుల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతోంది. దీంతో చాలా మంది కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ గూటికి చేరిపోయారు. మిగిలిన కార్యకర్తలను కూడా ముందుకు నడిపించే నాయకుడు కనిపించడం లేదు. చాలా చోట్ల ఉదయం దీక్ష ప్రారంభం, సాయంత్రం దీక్ష ముగింపు సందర్భంలో మినహా మిగిలిన సమయంలో శిబిరాల్లో పార్టీ కార్యకర్తలు కనిపించడం లేదు.



భీమవరంలో టీడీపీ శిబిరం వద్ద ఖాళీ కుర్చీలు (ఫైల్)

సర్వే లక్ష్యాలను సాధించాలి

జేసీ రామసుందర్‌రెడ్డి



మాట్లాడుతున్న జేసీ రామసుందర్‌రెడ్డి

భీమవరం(ప్రకాశం చౌక్): ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి సత్ఫలితాలు సాధించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సమిత్వ, రీ సర్వే అంశాలపై జిల్లాస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండలాల్లో దశల వారీగా రీ సర్వే ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. నిబంధనల మేరకు క్రమపద్ధతిలో పనులు నిర్వహించినప్పుడే మెరుగైన ఫలితాలు సాధించగలమన్నారు. అధికారులు అందుబాటులో ఉన్న యంత్రాంగాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. లక్ష్యసాధనలో వెనుకబడిన మండలాల అధికారులపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మూడో దశలో 20 మండలాల్లోని 104 గ్రామాల్లో సర్వే జరుగుతుందని, వాటిలో సుమారు 21 గ్రామాల్లో విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని జిల్లా సర్వే అధికారి వివరించారు. అదే స్ఫూర్తితో మిగిలిన మండలాల్లో పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సమిత్వకు సంబంధించి లక్ష్యాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని డీపీఓను జేసీ ఆదేశించారు. డీఆర్వో కె.కృష్ణవేణి, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ కానాల సంగీత్ మాధుర్, ఆర్డీఓలు దాసి రాజు, కె.చెన్నయ్య, డీపీఓ జీవీకే మల్లికార్జునరావు, డీఎస్ఓ ఎన్.సరోజ, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, తహసీల్దార్లు, డీటీలు, ఈఓపీఆర్డీలు పాల్గొన్నారు.

బాణసంచా విక్రయాల్లో నిబంధనలు తప్పనిసరి



మాట్లాడుతున్న ఆర్డీఓ చెన్నయ్య

తాడేపల్లిగూడెం రూరల్: మందుగుండు సామగ్రి విక్రయాల్లో నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలని తాడేపల్లిగూడెం ఆర్డీఓ చెన్నయ్య అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బాణసంచా సామగ్రి దుకాణ యజమానులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బాణసంచా తయారీకి అనుమతి లేదని, వ్యాపారులు సామగ్రిని దిగుమతి చేసుకుని విక్రయించాలని సూచించారు. స్టాక్ పాయింట్ల వద్ద ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలన్నారు. విద్యుత్ కనెక్షన్లు, బల్బులు ఏర్పాటు చేయడం, విక్రయ ప్రాంతంలో టెస్టింగ్ వంటివి నిషిద్ధమన్నారు. అగ్నిమాపక దళాధికారి జీవీ రామారావు మాట్లాడుతూ స్టాక్ పాయింట్ల వద్ద ఫైర్ ఫైటింగ్ ఎక్విప్‌మెంట్ విధిగా ఉండాలన్నారు. సేఫ్ దీపావళికి అంతా సహకరించాలని కోరారు. డిప్యూటీ తహసీల్దార్ అనూరాధ, ఫైర్ సిబ్బంది దీవెన్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం

మంత్రులు కొట్టు, కారుమూరి

తాడేపల్లిగూడెం రూరల్: ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం వెంకట్రామన్నగూడెం పీహెచ్‌సీలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకుడు పోలిమోను శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలోనే వ్యాధులను గుర్తించి వైద్యం అందించడం జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్య ఉద్దేశమన్నారు. నిపుణులైన వైద్యుల సలహాల మేరకు ఉన్నత వైద్యం అందిస్తారన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిబద్ధతతో సీఎం జగన్ పాలన అందిస్తున్నారన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు 650 హామీలిచ్చి ప్రజలను మోసం చేశారని, అవినీతి కేసుల్లో జైలులో ఉన్నాడని ధ్వజమెత్తారు. గూడెంలో కోతలరాయుళ్లు చాలా మంది ఉన్నారని, వారి బండారం త్వరలోనే బయట పడుతుందన్నారు. తనను నమ్మి ఓట్లేసిన నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని నిలబెడుతున్నానని, నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ జరగని అభివృద్ధి కార్యక్రమాలు చేశానన్నారు. సమర్థవంతమైన పాలన అందిస్తున్న సీఎం జగన్‌ను కాదని, దుర్మార్గుడైన చంద్రబాబును గెలిపించుకుంటామా? అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో జగన్ నాయకత్వాన్ని నిలబెట్టుకోవాలని ప్రజలను కోరారు. జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, ఎంపీపీ పొనుకుమాటి శేషులత, వైఎస్సార్ సీపీ నాయకుడు ముప్పిడి సంపత్‌కుమార్ తదితరులు మాట్లాడారు. సర్పంచ్‌లు పోలిమోను నాగఅంజూష, ఉండ్రాజవరపు చంద్రిక, ఎలిపే గాంధీ, కమిషనర్ ఎ.శామ్యూల్, ఎంపీడీఓ ఎం.విశ్వనాథ్ పాల్గొన్నారు.



వెంకట్రామన్నగూడెంలో మందులు అందిస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



పేకేరులో సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

గతంలో ఎన్నడూలేని విధంగా..

ఇరగవరం: గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. ఇరగవరం మండలంలోని పేకేరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటా సర్వే చేసి ఆరోగ్యం సరిగాలేని వారిని గుర్తించి స్థానికంగా చికిత్స అందించడంతో పాటు అత్యవసర కేసులను రిఫరల్ ఆస్పత్రులకు సిఫార్సు చేస్తారన్నారు. స్థానికంగానే ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందిస్తారన్నారు. ప్రతి ఇంటిలో బిడ్డలా సీఎం జగన్ మంచి చేస్తున్నారని, మరలా ఆయన్ను ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. పేదల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. జెడ్పీటీసీ పంపన అంజిబాబు, ఎంపీపీ అలివేలు మంగతాయారు, ఏపీపీ వెలగల సాయిబాబారెడ్డి, సర్పంచ్ బెల్లంకొండ హేమకుమారి, సొసైటీ అధ్యక్షులు మల్లిరెడ్డి నాగార్జున, చవ్వాకుల శ్రీనివాస్, ఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, మండల పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, ఎంపీడీఓ ఎ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్జీలకు నాణ్యమైన పరిష్కారం

కలెక్టర్ ప్రశాంతి

పెనుమంట్ర: జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెనుమంట్ర మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా ప్రధాన కేంద్రంలో జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దీనిని ప్రజలకు మరింత చేరువ చేసేలా మండల స్థాయిలో జిల్లా అధికారులతో నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో నిర్దేశిత తేదీల్లో ఈ కార్యక్రమం నిర్వహించి అర్జీలను జేకేసీ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి ప్రతి అధికారి తమ శాఖలకు చెందిన అర్జీలకు పరిష్కార మార్గాలు చూపాలన్నారు. సచివాలయ సిబ్బంది జేకేసీపై ప్రత్యేక శ్రద్ధ వహించి పనిచేయాలన్నారు. వచ్చిన అర్జీల్లో 90 శాతం సచివాలయ పరిధిలోనే ఉంటున్నాయని, అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏలో లేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా 74 విజ్ఞప్తులు రాగా కొన్నింటిని స్థానిక అధికారులతో చర్చించి తక్షణ పరిష్కారానికి సూచనలు ఇచ్చారు. ఇన్‌చార్జి ఆర్డీఓ కె.కృష్ణవేణి, డీఎల్‌డీఓ కేసీహెచ్ అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి జీవీకే మల్లికార్జునరావు, తహసీల్దార్ డీవీఎస్ అశోక్ వర్మ, ఎంపీడీఓ పి.పద్మజ, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేట్ ట్రిబ్యునల్ మెంబర్ తాళం దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.



జగనన్నకు చెబుదాంలో సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ ప్రశాంతి

పాలకొల్లు కమిషనర్‌కు పదోన్నతి

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు మున్సిపల్ కమిషనర్ బీ ఆర్ఎస్ శేషాద్రికి గ్రేడ్-1 అధికారిగా పదోన్నతి వచ్చింది. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గ్రేడ్-2 కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నానని, గురువారం డీఎంఏ కార్యాలయం నుంచి పదోన్నతి ఉత్తర్వులు వచ్చాయన్నారు. మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. పట్టణ ప్రణాళికా విభాగం అధికారి రామబ్రహ్మం, డ్వాక్రా సీఎంఎం రత్నాకర్, ఇంజనీరింగ్ విభాగం ఏఈలు సాంబశివుడు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్ శేషాద్రిని అభినందిస్తున్న సిబ్బంది

పకడ్బందీగా ఎన్నికల సామగ్రి తనిఖీ

భీమవరం(ప్రకాశం చౌక్): ఈవీఎంలు, వీవీ ప్యాట్‌ల మొదటి దశ తనిఖీ కోసం పక్కా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి శుక్రవారం ఈవీఎంలు, వీవీ ప్యాట్‌ల ఫస్ట్ లెవిల్ చెకింగ్‌పై సన్నద్ధత తదితర అంశాలపై అన్ని కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా సమీక్షించారు. భీమవరం కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్‌రెడ్డి, డీఆర్వో కె.కృష్ణవేణి హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 16 నుంచి నిర్వహించే ఫస్ట్ లెవిల్ చెకింగ్‌లో ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. భీమవరం ఈవీఎం గోడౌన్లలో నిర్వహించే ప్రక్రియ కోసం అవసరమైన సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షులు నుంచి ఫొటోలతో ఆథరైజేషన్ లెటర్ తీసుకురావాలని, వారికి మాత్రమే ఫస్ట్ లెవిల్ చెకింగ్‌కి ప్రవేశం ఉంటుందని, ఈ విషయం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు తెలియజేయాలన్నారు. తనిఖీ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు త్వరగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

నేడు, రేపు ఎస్సై మెయిన్స్ పరీక్షలు

- ఏలూరులో 5 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- ఉదయం 9 గంటలకే కేంద్రాల్లోకి అనుమతి
- ఏలూరు రేంజ్‌లో 4,162 మంది అభ్యర్థులు

ఏలూరు టౌన్ : ఏపీ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చేపట్టిన సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్‌ఐ) పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా మెయిన్స్ పరీక్షకు రంగం సిద్ధమైంది. ప్రాథమిక పరీక్ష, దేహదారుఢ్య పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థులకు తుది దశ పరీక్షలు నిర్వహించనున్నారు. ఏలూరు రేంజ్ పరిధిలో మెయిన్స్ పరీక్షలు రాసే అభ్యర్థులకు ఏలూరులో ఐదు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఏలూరు రేంజ్ డీఐజీ జీవీజీ అశోక్‌కుమార్ పర్యవేక్షణలో పరీక్షలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఏలూరు రేంజ్ పరిధిలో కృష్ణా జిల్లా, పూర్వ ఉభయ గోదావరి జిల్లాల అభ్యర్థులు హాజరుకానున్నారు. ఈ మేరకు ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్షించిన ఆయన కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షలు ఈ నెల 14, 15 తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహిస్తారు. ఏలూరు నగరంలో ఎస్‌ఐ పోస్టుల మెయిన్స్ రాత పరీక్షలకు 5 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏలూరు రేంజ్ పరిధిలో 4,162 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. వీరిలో 3649 మంది పురుషులు, మరో 513 మంది మహిళా అభ్యర్థులు ఉన్నారు. ఏలూరు శివారులోని సీఆర్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, సీఆర్‌ఆర్ పాలిటెక్నిక్ కళాశాల, సీఆర్‌ఆర్ మహిళా కళాశాలతో పాటు, కొత్త బస్టాండ్ సమీపంలోని సీఆర్‌ఆర్ అటానమస్ డిగ్రీ కళాశాల, ఏలూరు జీజీహెచ్ సమీపంలోని సెయింట్ థెరిస్సా కళాశాలల్లో పరీక్షలు నిర్వహిస్తారు. డీఐజీతో పాటు ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, కృష్ణా ఎస్పీ జాషువా, అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీధర్, ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ ఎంజేవీ భాస్కరరావు, ఏలూరు డీఎస్పీ ఇ.శ్రీనివాసులు, ఎస్‌బీ సీఐ ఎం.సుబ్బారావు, సీఐలు, ఎస్‌ఐలు ఉన్నారు.


ఏలూరులోని పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్, ఎస్పీలు మేరీ ప్రశాంతి, జాషువా, శ్రీధర్

అభ్యర్థులకు అధికారుల సూచనలు

- అభ్యర్థులు తమ హాల్‌టిక్కెట్, ఇతర ధ్రువీకరణ పత్రాలతో రావాలి
- ఉదయం 9 గంటలకే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు
- ఉదయం 10 గంటలకు మొదటి పరీక్ష ప్రారంభం
- మధ్యాహ్నం 2.30 గంటలకు రెండో పరీక్ష
- అభ్యర్థుల బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్స్ తీసుకుంటారు.
- మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు 4 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు తీసుకురావాలి
- అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్, స్మార్ట్ వాచ్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకొచ్చేందుకు అనుమతి లేదు
- పరీక్షా కేంద్రాల్లోకి అధికారులు సైతం సెల్‌ఫోన్ తీసుకువెళ్లకుండా నిబంధన

పటిష్ట భద్రత

ఎస్సై పోస్టుల భర్తీకి సంబంధించి మెయిన్స్ పరీక్షకు ఏలూరు నగరంలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాం. నగరంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. అభ్యర్థులకు ఏలూరు కొత్త బస్టాండ్, రైల్వేస్టేషన్లలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశాం. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.

– జీవీజీ అశోక్‌కుమార్, డీఐజీ

క్లుప్తంగా

గిన్నిస్‌బుక్ రికార్డులో అధ్యాపకురాలి వ్యాసం


అధ్యాపకురాలికి ధ్రువపత్రాలు అందజేస్తున్న గణపవరం జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్

గణపవరం: గణపవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో భౌతిక శాస్త్ర అధ్యాపకురాలిగా పనిచేస్తున్న సీహెచ్ సురేఖ షారోన్ అరుదైన ప్రయత్నంలో తన వంతు సాయం అందించారు. అతి పెద్ద పుస్తకంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకు ఎక్కిన పుస్తకంలో ఆమె వ్యాసం ప్రచురితమైంది. ఇఎస్ఎన్ పబ్లికేషన్స్ చెన్నై వారు ప్రచురించిన అడ్వాన్స్‌మెంట్ ఇన్ ఫిజిక్స్ బుక్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులోకి ఎక్కింది. అందులో ఆమె రాసిన ఇండక్షన్ టు గ్రీన్ కెమిస్ట్రీ అంశంపై ఆర్టికల్ ప్రచురితమైంది. ఆమెకు ఇఎస్ఎన్ పబ్లికేషన్స్ సర్టిఫికెట్‌తో పాటు, ప్రశంసా పత్రం, మెడల్ అందచేశారు. కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రరాజు, కళాశాల సిబ్బంది ఆమెను అభినందించారు.

నరసాపురం-వికారాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు

నరసాపురం: దసరా రద్దీని దృష్టిలో పెట్టుకుని నరసాపురం-వికారాబాద్ మధ్య రెండు ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ ప్రవేశపెట్టినట్టు నరసాపురం రైల్వే స్టేషన్ మాస్టర్ దివాకర్‌బాబు చెప్పారు. ఈ నెల 15,16 తేదీల్లో ఈ రైళ్లు నడుస్తాయి. 07453 సర్వీస్ నెంబర్‌తో ఈ నెల 15న ఆదివారం నరసాపురంలో సాయంత్రం 6 గంటలకు బయలుదేరి పాలకొల్లు, భీమవరం, గుంటూరు మీదుగా మరుసటిరోజు ఉదయం 5.55 గంటలకు వికారాబాద్ చేరుకుంటుంది. మళ్లీ 07454 సర్వీస్ నెంబర్‌తో 16న సాయంత్రం 5.15 గంటలకు వికారాబాద్‌లో బయలుదేరి మంగళవారం ఉదయం 4.17 గంటలకు నరసాపురం చేరుకుంటుంది.

19న స్థాయీ సంఘ సమావేశాలు

ఏలూరు(మెట్రో): ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు ఈనెల 19న ఉదయం 10 గంటల నుంచి ఏలూరులోని జిల్లా ప్రజా పరిషత్ సమావేశపు హాలులో నిర్వహిస్తారని జెడ్పీ సీఈఓ కె.రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు అజెండాలో అంశాలపై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

వరకట్న వేధింపుల కేసు నమోదు

జంగారెడ్డిగూడెం: వివాహిత ఫిర్యాదు మేరకు వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై వై.మంగయ్య తెలిపారు. స్థానిక ఉప్పలమెట్టలో వేములపూడి శ్రీను, చంద్రలు నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు సంతానం. భార్య చంద్రపై అనుమానంతో శ్రీను మద్యం తాగి వచ్చి వేధిస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 12న శ్రీను భార్య, ఇద్దరు పిల్లలను కొట్టి ఇంటి నుంచి గెంటివేశాడన్నారు. ఆ మేరకు చంద్ర ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

బ్యాంకులో రూ.25.62 లక్షల మేర అవకతవకలు

నరసాపురం: నరసాపురం పట్టణం మిషన్ హైస్కూల్ రోడ్డులో ఉన్న బంధన్ బ్యాంకులో మేనేజర్ ఎం.శ్రీకృష్ణ చేతివాటం చూపించాడు. ఖాతాదారుల వేలిముద్రలు, సంతకాలు తీసుకుని వారి ఖాతాల్లోంచి రూ 25.62 లక్షలు కొట్టేశాడు. దీనిపై శుక్రవారం సాయంత్రం నరసాపురం పట్టణ పోలీసుస్టేషన్‌లో బ్యాంకు ఏరియా మేనేజర్(పాలకొల్లు) ఎండీ నూర్‌కాన్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్టు టౌన్ హెడ్‌కానిస్టేబుల్ జె.నాగేశ్వరరావు చెప్పారు. లక్ష్మణేశ్వరం గ్రామానికి చెందిన ముగ్గురి ఖాతాల్లోంచి మూడురోజుల క్రితం రూ 1.10 లక్షలు డ్రాచేసినట్టు వారి ఫోన్లకు మెసేజ్‌లు వచ్చాయి. దీంతో వారు బ్యాంకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఏరియా మేనేజర్ వచ్చి గురువారం విచారణ చేపట్టారు. ముగ్గురి ఖాతాల్లోంచి తీసుకున్న రూ 1.10 లక్షలు శ్రీకృష్ణ జమ చేశాడు. అనుమానం వచ్చిన బ్యాంకు అధికారులు ఇంతకు ముందు ఇలాంటి పనులు ఏమైనా చేశావా? అని శ్రీకృష్ణను నిలదీయగా మొత్తం రూ 25.62 లక్షలు డ్రాచేసినట్లు చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రైల్వే ట్రాక్‌ల మార్పిడి

- వందేభారత్ రైళ్ల వేగానికి అనుగుణంగా మార్పులు చేర్పులు
- చేబ్రోలులో ప్రత్యేక గోడౌన్ ఏర్పాటు


పీక్యుఆర్ఎస్ మిషన్ సాయంతో ట్రాక్‌కు సిమెంట్ స్లీపర్లు బిగించిన దృశ్యం


చేబ్రోలు రైల్వేయార్డులో ఉంచిన సిమెంటు స్లీపర్లు

ఉంగుటూరు: వందే భారత్ వంటి సూపర్‌ఫాస్ట్ రైళ్ల వేగానికి తగ్గట్లుగా ట్రాక్‌లు, సిమ్మెంటు దిమ్మలు మార్చే పనులు రైల్వే శాఖ చేపట్టింది. దీనికి సంబంధించి చేబ్రోలులో గోడౌన్ ఏర్పాటు చేశారు. పాత సిమెంట్ స్లీపర్లు తీసి వాటిని చేబ్రోలులో భద్రపరుస్తున్నారు. కొత్త సిమెంటు స్లీపర్లను ఇక్కడ నుంచి అవసరమైన ప్రాంతాలకు తీసుకువెళ్లి అమరుస్తున్నారు. 120 నుంచి 140 కిలోమీటర్ల వేగానికి తగ్గట్టుగా సిమెంట్ స్లీపర్లను తయారుచేశారు. వీటిని గుంటూరు సమీపంలోని నల్లపాడు, విజయవాడ దగ్గర కొండపల్లి, గుత్తి సమీపంలోని వాడి, పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో సిమెంటు స్లీపర్లు తయారుచేస్తున్నారు. అక్కడనుంచి చేబ్రోలు తరలించి యార్డులో ఉంచారు. ట్రాక్‌కు సిమెంట్ దిమ్మలు అమర్చి అవసరమైన చోటుకు తీసుకెళ్తున్నారు.

అధిక వేగం తట్టుకునేలా ఏర్పాటు

విజయవాడ-భీమవరం, కైకలూరు, తణుకు, అత్తిలి ప్రాంతం, ఏలూరు నుంచి నిడదవోలు మధ్యలో పాతవి తొలగించి కొత్త వాటిని అమర్చే పనులు నిర్వహిస్తున్నారు. ప్యానల్ అంతా ఇక్కడే తయారు చేసి తీసుకువెళ్తున్నారు. ఇలాంటి ప్యానల్ యార్డులు కోస్తా రైలు మార్గంలో చేబ్రోలుతో పాటు మేడపాడు, మండవల్లిలో ఉన్నాయి. కొత్త స్లీపర్లలో ఐరన్ ఎక్కువగా వాడడంతో రైలు వేగం ధాటికి తట్టుకునేలా తయారు చేశారు. ట్రాక్ మాత్రం సికింద్రాబాద్ సమీపంలోని మౌలాలిలో తయారవుతోంది. చేబ్రోలులో ఇక్కడ రైల్వే స్థలం ఎక్కువగా ఉండటంతో గొడౌను ఏర్పాటు చేశారు. ట్రాక్‌కు సిమెంటు స్లీపర్లకు అమర్చే పనులు పీక్యుఆర్ఎస్ మిషన్ చేస్తోంది. ప్రత్యేకమైన క్రేన్ల సాయంతో వీటిని తరలించేందుకు ఉపయోగిస్తున్నారు. రెండు స్లీపర్లకు మధ్య 60 సెంటీమీటర్ల దూరంతో ఏర్పాటు చేస్తున్నారు. ఇక ట్రాక్ పొడవు 12 మీటర్లు 65 సెంటీమీటర్లు ఉండగా.. ఒక ట్రాక్‌కు 21 సిమెంటు స్లీపర్లు అమరుస్తున్నారు. ఇక్కడ బిగించిన ఈ ప్యానల్స్‌ను తీసుకువెళ్లి అవసరమైన చోట అమరుస్తున్నారు. కిలోమీటరుకు 168 ట్రాక్ ప్యానల్స్ అమరుస్తున్నారు. వేగంగా నడిచే రైళ్ల ధాటికి ఇవి సరిపోతాయని రైల్వే ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నరాఉ. తాడేపల్లిగూడెం -ఏలూరు మధ్య ఆఫ్‌లైన్‌లో వీటి బిగింపు పూర్తి చేశారు. కైకలూరు -భీమవరం మధ్య కూడా మార్పిడి పనులు నిర్వహిస్తున్నారు.

బెట్టింగ్ గ్యాంగ్‌లపై ఉక్కుపాదం



నూజివీడు పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ దాసరి మేరీ ప్రశాంతి

నూజివీడు: క్రికెట్ బెట్టింగ్ ఆడేవారిపై, నిర్వాహకులపై ఉక్కుపాదం మోపుతామని జిల్లా ఎస్పీ దాసరి మేరీ ప్రశాంతి హెచ్చరించారు. నూజివీడు పట్టణ పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం ఎస్పీ తనిఖీ చేశారు. దీనిలో భాగంగా స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఎస్పీ విలేకర్లతో మాట్లాడుతూ క్రికెట్ బెట్టింగ్‌లకు సంబంధించి 27 మంది పాత నేరస్తులను బైండోవర్ చేశామన్నారు. ఎవరైనా నిర్వాహకులుంటే వారిపైన చర్యలు తీసుకుంటామన్నారు. రౌడీషీటర్లపైన నిరంతరం నిఘా ఉంచామని, వారు ఎలాంటి క్రిమినల్ సంఘటనలకు పాల్పడకుండా చూస్తున్నామన్నారు. పట్టణంలో 15మంది రౌడీషటర్లు ఉన్నారని, వారిలో 14 మందిని బైండోవర్ చేశామన్నారు. ఏలూరు యాసిడ్ దాడి ఘటనలో ముగ్గురు నిందితులకు యాజ్జీవశిక్ష పడటంతో పోలీస్ శాఖ ప్రతిష్ట మరింత పెరిగిందన్నారు. సంఘటన జరిగిన రోజు నుంచి 117 రోజుల్లో నిందితులకు శిక్ష పడేలా పోలీసు అధికారులు నిరంతరం పనిచేశారన్నారు. జిల్లాలో మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామని చెప్పారు. ఆగిరిపల్లిలో కానిస్టేబుల్ హత్యకు గురికావడం డిపార్ట్‌మెంట్‌ను కలిచివేసిందని, ఆ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా పకడ్బందీగా విచారణ జరుగుతుందన్నారు. గంజాయిని రవాణా చేసేవారిపైనే కాకుండా సప్లయ్ చేస్తున్న వారిపైన, వినియోగించే వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ ఈడే అశోక్‌కుమార్‌గౌడ్, పట్టణ, రూరల్ సీఐలు ఎంవీఎస్ఎన్ మూర్తి, పీ.బాలసురేష్‌బాబు, ఎస్ఐలు తలారి రామకృష్ణ, వెంకటేష్, శాగం రాధాకృష్ణారెడ్డి ఉన్నారు .

యువకుడి అనుమానాస్పద మృతి


మృతుడు కంభపు సాయి

జంగారెడ్డిగూడెం: అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతిచెందాడు. జంగారెడ్డిగూడెం ఎస్సై ఆర్.మల్లికార్జునరెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన కంభపు సాయి (23) పద్మ థియేటర్ క్యాంటీన్‌లో కొంతకాలం పనిచేశాడు. శుక్రవారం ఉదయం 6 గంటలు దాటిన తరువాత క్యాంటీన్‌లో తాడుతో ఉరివేసుకున్నాడు. తండ్రి సీతారాముడు వచ్చే చూసేసరికి సాయి మృతిచెంది ఉన్నాడు. అతని మృతదేహం వద్ద రెండు ఉత్తరాలు ఉండగా, ఒక ఉత్తరంలో 'ఐ మిస్ యు రా బంగారం', మరో దానిలో 'ఐ లవ్ యు అమ్మ, బై' అని రాసి ఉంది. ఒక యువతి ఫొటో కూడా గుర్తించారు. ఘటనా స్థలాన్ని ఎస్సై పరిశీలించారు. యువతి ఫొటో దొరకడంతో ప్రేమ వ్యవహారం ఏమైనా ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సాయి తల్లి మూడేళ్ల క్రితం మృతిచెందింది. సాయి మృత దేహం వద్ద దొరికిన రెండు ఉత్తరాలు అతను రాసినవి కావని, అతను చదువుకోలేదని చెబుతున్నారు. 'ఐ లవ్ యు రా బంగారం' రక్తంతో రాసినట్లు ఉంది. సాయి మృతిపట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పట్టణానికి చెందిన ఒక వ్యక్తిపై అనుమానం ఉన్నట్లు తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఆర్వోబీ నిర్మాణానికి ప్రాథమిక సర్వే


భీమడోలులులో మ్యాపును పరిశీలిస్తున్న ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి, అధికారులు

భీమడోలు: ఆవాస ప్రాంతాలకు కిలోమీటర్ లోపు ఉన్న రైల్వే లెవెల్ క్రాసింగ్ గేట్లను మూసివేసే యోచనలో రైల్వే శాఖ ఉన్న నేపథ్యంలో భీమడోలులో రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన ప్రాథమిక సర్వేను శుక్రవారం నిర్వహించారు. ఆర్డీవో ఖాజావల్లి నేతృత్వంలో నేషనల్ హైవే అథారిటీ, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్‌శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. రెండు వైపులా 500 మీటర్ల వరకు సర్వే చేశారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకుండా ఆర్వోబీ, ఆర్‌యూబీల్లో ఏదొకటి నిర్మిస్తారన్నారు. సర్వే చేసి నివేదికను కలెక్టర్‌కు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌అండ్ బీ ఎస్ఈ జాన్‌మోషే, ఈఈ కిషోర్ బాపూజీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ విజయకుమార్, డీఈ రమేష్, ఏడీఈ కె.గోపాలకృష్ణ, తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి వృద్ధుడి మృతి


పోలవరం చుట్టుగుంట చెరువులో సోమరాజు (63) మృతదేహం

పోలవరం రూరల్ : పోలవరం గ్రామ పంచాయతీ ఎదురుగా ఉన్న చుట్టుగుంట చెరువులో నీటి కోసం వెళ్లి వృద్ధుడు ప్రమాదవశాత్తు చెరువులోపడి మృతిచెందాడు. మృతుడి కుమారుడు సాయిబాబా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బీసీ కాలనీకి చెందిన ముంగర సోమరాజు (63) గురువారం సమీపంలో ఉన్న చుట్టుగుంట చెరువుకు నీళ్లు తెచ్చేందుకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడిపోయాడు. శుక్రవారం చెరువులో మృతదేహాన్ని గుర్తించినట్లు పేర్కొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

ఉండి : బహిర్భూమికి వెళ్లి కాలుజారి చెరువులో పడిపోవడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉండి మండలం చెరుకువాడలోని వడ్డిగూడెం ప్రాంతానికి చెందిన సైదు ఏసు(43) గత రెండేళ్లుగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. గురువారం రాత్రి స్థానికంగా చెరువుగట్టుపై బహిర్భూమికి వెళ్లాడు. కాలకృత్యాలు తీర్చుకునే సమయంలో కాలుజారి చెరువులో పడిపోయాడు. కుటుంబీకులు రాత్రి అతని కోసం వెదికారు. చెరువులో అతని మృతదేహం కనిపించింది. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.

బంగారు వస్తువుల చోరీపై ఫిర్యాదు

ఉండి : గత నెల 3వ తేదీన ఆర్టీసీ బస్సులో జరిగిన చోరిపై ఈ నెల 13న బాధితురాలు ఉండి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గణపవరం మండలం ఎస్.కొందేపాడుకు చెందిన కొత్యాల రుక్మిణీ గత నెల 3న భీమవరం వెళ్ళి తిరిగి వస్తూ ఉండి మండలం యండగండిలో దిగి ఇంటికి చేరుకుంది. బస్సులో బంగారు వస్తువులున్న పర్సును ఎవరో దొంగిలించారని గ్రహించిన ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏలూరు జిల్లా టీడీపీ అధికార ప్రతినిధికి రిమాండ్

కొయ్యలగూడెం: టీడీపీ ఏలూరు జిల్లా అధికార ప్రతినిధి పెనుమర్తి రామ్‌కుమార్, అతని సోదరుడు పెనుమర్తి వరప్రసాద్‌లకు కోర్టు రిమాండ్ విధించింది. కొయ్యలగూడెం ఎస్సై జీజే విష్ణువర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నరసన్నపాలెం వద్ద జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన వైద్యుడు దండమూడి ప్రసాద్‌కు పొలం ఉంది. ఈ పొలం విషయంలో పెనుమర్తి రామ్‌కుమార్, అతని సోదరుడు వరప్రసాద్ ఈ నెల 7న డాక్టర్ దండమూడి ప్రసాద్‌పై దాడి చేసి గాయపర్చారు. డాక్టర్ ప్రసాద్ కొయ్యలగూడెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేసిన ఎస్సై దాడి చేసిన పెనుమర్తి రామ్‌కుమార్, అతని సోదరుడు వరప్రసాద్‌లు నిందితులుగా గుర్తించి శుక్రవారం అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరిని జంగారెడ్డిగూడెం కోర్టులో హాజరుపరచగా, ఈ నెల 25 వరకు కోర్టు రిమాండ్ విధించినట్లు ఎస్సై చెప్పారు.

● గడపగడపకు సంక్షేమం


తణుకు కల్చరల్ : మండలంలోని ముద్దాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు


ఉండి : మండలంలోని పాందువ్వలో సంక్షేమ పథకాల బ్రోచర్‌లు అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

తూర్పుతాళ్లులో రగ్బీ సెలెక్షన్స్


రగ్బీ గేమ్స్ సెలెక్షన్‌లో ఎంపికైన బాలికల జట్టు

నరసాపురం రూరల్: చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరమని జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శులు పిఎస్ఎన్ మల్లేశ్వరరావు, రాజేంద్రకుమార్ అన్నారు. మండలంలోని తూర్పుతాళ్లు ఉన్నతపాఠశాల ఆవరణలో శుక్రవారం జిల్లాస్థాయి రగ్బీ స్కూల్ గేమ్స్ సెలెక్షన్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే, ఆరోగ్యంతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగుపడతాయన్నారు. సెలెక్షన్స్‌లో జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల నుంచి 150 మంది విద్యార్థులు హాజరయ్యారు. అండర్-17, అండర్-19 విభాగాలలో పోటీలు నిర్వహించి ఎంపిక చేశారు. కార్యక్రమంలో స్కూల్‌గేమ్స్ కార్యదర్శి కె జయరాజు, పీడీలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్‌పై వృద్ధుడి మృతదేహం

హనుమాన్‌జంక్షన్ రూరల్: స్థానిక నూజివీడు రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాక్‌పై వృద్ధుడి మృతదేహాన్ని శుక్రవారం పోలీసులు గుర్తించారు. ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం గుంటుపల్లి గ్రామానికి చెందిన ధర్మా సత్యనారాయణ హనుమాన్‌జంక్షన్ సమీపంలోని రైల్వే స్టేషన్ వద్ద రైలు పట్టాలపై విగతజీవిగా కనిపించాడు. స్థానికులు గమనించి, ఏలూరు రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ప్రమాదవశాత్తూ జారి పడి మృతిచెందినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. ఏలూరు రైల్వే పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

పెనుమంట్ర: నెలమూరు గ్రామంలో మనస్పర్థలు కారణంగా పాలకొల్లు మండలం కాపవరానికి చెందిన నక్కాప్రకాశరావు(38) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై షేక్ మదీనాబాషా శుక్రవారం తెలిపారు. ప్రకాశరావు నెలమూరులో ఆక్వాచెరువుల వద్ద కూలీగా పని చేస్తూ అత్తవారి ఇంటి వద్ద ఉంటున్నాడు. ఇటీవల భార్యతో, కుటుంబ సభ్యులతోను కాపవరంలో ఉన్న ఇల్లు విషయమై గొడవ పడుతున్నారు. ప్రకాశరావు మాట కుటుంబ సభ్యులు వినకపోవడంతో మనస్తాపానికి గురై ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రకాశరావు భార్య శ్రావణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నలుగురికి జరిమానా

ఏలూరు టౌన్: ఏలూరు నగరంలో పలు ప్రాంతాల్లో వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా నలుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు, మరో 15 మందిపై ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కేసులు నమోదు చేశామని ఏలూరు ట్రాఫిక్ సీఐ కేవీఎస్ వరప్రసాద్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో శుక్రవారం నలుగురిని న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున జరిమానా విధించారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నామని చెప్పారు.

క్లుప్తంగా

భవిత కేంద్రంలో ఘనంగా దసరా సంబరాలు



దివ్యాంగులతో దసరా వేషధారణ

(టీఓసీ): స్థానిక సుబ్బారావుపేట భవిత దివ్యాంగుల శిక్షణా కేంద్రంలో శుక్రవారం దసరా పండుగను పురస్కరించుకొని ముందస్తుగా దివ్యాంగుల విద్యార్థులతో దసరా అమ్మవారి వేషధారణలు, శక్తి వేషాలు ప్రదర్శించారు. భవితా కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్‌కే బాలీశ్వరయ్య మాట్లాడుతూ పండుగల ప్రాముఖ్యతను, సంప్రదాయాలను తెలియజేసేందుకు ముందస్తు పండుగ విశేషాలతో కూడిన కార్యక్రమాలను సెంటర్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం జ్యోతి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, దివ్యాంగుల విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం



తణుకులో మరుగుదొడ్లను ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, తదితరులు

తణుకు టౌన్: నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు స్వచ్ఛత, పరిశుభ్రత కార్యక్రమాలకు రాష్ట్ర పౌర సరఫరాలు వినియోగదారుల వ్యవహారాల శాఖామంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తణుకు ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి చెప్పారు. శుక్రవారం తణుకు పట్టణంలోని 12వ వార్డు మల్లికాసుల పేటలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యుడు ఎస్వీ జాకబ్ బాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొట్లసురేష్, వార్డు ఇన్‌చార్జి సామంతుల అప్పారావు, వార్డు అడ్మిన్లు రాజేష్, శ్రీనివాస్‌లు, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు కేజే రాజశేఖర్, ముత్యం, సురేష్, వలంటీర్లు పాల్గొన్నారు.

మాధవరం విద్యార్థుల ప్రతిభ



రాష్ట్ర స్థాయికి ఎంపికైన మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

తాడేపల్లిగూడెం రూరల్: జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ అండర్–14, 17 త్రోబాల్ పోటీల్లో మండలంలోని మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉప్పలపాటి సత్యసాయి, సొంగా కీర్తినలు ప్రతిభ కనబర్చి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ప్రధానోపాధ్యాయుడు సీహెచ్‌వీవీ. సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారిని నడపన శ్రీనివాసరావు, పీడీ సింహాద్రి సరిత, ఉపాధ్యాయులు అభినందించారు.

న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): కోర్టుల్లో ఫైల్ చేసే అన్ని రకాల పిటిషన్లపై న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించిన రూ.20 స్టాంప్‌ను అతికించేలా అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ చట్టంలో సవరణలు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కొవ్వూరి అప్పిరెడ్డి మాట్లాడుతూ బార్ కౌన్సిల్ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. బార్ కౌన్సిల్ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోకుంటే ఆమరణ నిరాహార దీక్షకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ దాసం సునీల్‌కుమార్, ఉపాధ్యక్షుడు తోట మురళీ, కోశాధికారి కొత్తపల్లి ప్రసాద్, న్యాయవాదులు మానుకొండ గోపాలరావు, రవి ప్రసాద్, దశరాథరామ్, హరిసుబ్బారావు, భూపాల్, చక్రధర్‌రావు, కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆరోగ్య నియమాలు పాటించాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): ప్రతి ఒక్కరు ఆరోగ్య నియమాలు పాటించాలని సబ్ యూనిట్ అధికారి వై.వి.లక్ష్మణరావు అన్నారు. డాక్టర్ వైఎస్‌ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రం యాగర్లపల్లి, కడకట్ల పరిధిలోని 19, 20, 34, 35 వార్డులలో శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు హెల్త్ సిబ్బందిచే జరిగాయి. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్య నియమాలు పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టేందుకు పరిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలన్నారు. వారానికి ఒక్కసారి డ్రై డే పాటించడం ద్వారా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు వెంకటలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు చేరువగా ప్రభుత్వ వైద్యం

- మంత్రి కారుమూరి నాగేశ్వరరావు
- గ్రామాల్లో జగనన్న సురక్ష శిబిరాలు



అత్తిలి: కె సముద్రపుగట్టులో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



పెంటపాడు: కొండేపాడులో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం ప్రారంభిస్తున్న ఎంపీపీ దాసరి హైమావతి

అత్తిలి: పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం అత్తిలి మండలం కె సముద్రపుగట్టు గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రతి ఇంటిని జల్లెడ పడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వారికి ఒక్కరూపాయి ఆర్థికభారం లేకుండా వైద్యనిపుణులచే ఉచిత వైద్యసేవలు అందించే బృహత్తర కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షల ద్వారా అనారోగ్య సమస్యల్ని గుర్తించి, వారికి ఉచితంగా వైద్యం అందించడంతో పాటు సలహాలు, సూచనలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజల యోగక్షేమాలు, ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధి గురించి నిరంతరం ఆలోచించే వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నదే సీఎం జగన్ ధ్యేయమని చెప్పారు. ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌కు అనుసంధానంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. 7 రకాల వైద్యపరీక్షలు చేసి, వ్యాధిని గుర్తించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నారని తెలిపారు. దీనితో పాటు జగనన్న ఆరోగ్యసురక్ష ద్వారా మరింత మెరుగైన ఆరోగ్యసేవలు గ్రామస్థాయిలో ప్రతీ ఒక్కరికి అందాలనే ఉద్దేశ్యంతో ఈకార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఎమ్మెల్సీ జయమంగళం వెంకటరమణ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని, ప్రజలు ఈకార్యక్రమానికి హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 1003 మందికి



పెంటపాడు : జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యపరీక్షలు చేస్తున్న దృశ్యం

వైద్యసేవలు అందించారు. 18 మందిని వివిధ చికిత్సల నిమిత్తం రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, సర్పంచ్ బండి వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు అద్దంకి శ్రీను, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, ఉపసర్పంచ్ యాళ్ల అనిత, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు గారపాటి నాగరాజు, కంకటాల సతీష్, కముజు శ్రీనివాస్, బండి సత్యనారాయణ, వూడిమూడి ప్రసాద్, వేంద్ర శ్రీనివాసరావు, మలుల్ల రామకృష్ణ, బుంగా పద్మారావు, వైద్యులు డాక్టర్ కె నాగరాజు, డాక్టర్ చాముండేశ్వరి, డాక్టర్ కె దుర్గాభవాని, డాక్టర్ ఆర్ దివ్య పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం

పెంటపాడు: ప్రభుత్వం అందజేస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ దాసరి హైమావతి పేర్కొన్నారు. బి.కొండేపాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. సర్పంచ్ కట్టా దానయ్య



తణుకు టౌన్ వేల్పూరు పోషకాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న మంత్రి కారుమూరి, ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ

అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ హైమావతి, పార్టీ మండల శాఖ అధ్యక్షులు కైగాల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోగులు ఉన్నత వైద్యం కోసం ఎక్కడికి వెళ్లినా వారి ఆరోగ్య స్థితిగతులను ప్రత్యేక పోర్టల్‌లో పొందుపరచేందుకు వీలుగా ప్రతి ఒక్కరూ వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రతి రోజు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేస్తున్న ముదునూరు, పెంటపాడు పీహెచ్‌సీ వైద్యాధికారులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ముదునూరు పీహెచ్‌సీ డాక్టర్ ఎస్వీ రమణ, డాక్టర్ పూజిత, పెంటపాడు పీహెచ్‌సీ డాక్టర్ తోట రాజేష్‌ల ఆధ్వర్యంలో పలువురు ప్రత్యేక వైద్యులు రోగులకు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఎంపీటీసీ సభ్యులు దేవరశెట్టి సత్యనారాయణ, గుండుమోగుల సాంబయ్య, కొండేపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్రే కృష్ణమూర్తి, స్కూల్ హెచ్‌ఎం శామ్యూల్‌రాజు, కార్యదర్శి శ్రీరంగ, వీఆర్వో గుప్తా, ఐసీడీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం కోసమే ఆరోగ్య సురక్ష శిబిరాలు

తణుకు టౌన్: ప్రజల ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. నాలుగేళ్ల కాలంలో రాష్ట్రంలో ఇప్పటి వరకూ రూ. 2.36 లక్షల కోట్లను అర్హులైన పేదలకు వివిధ పథకాల ద్వారా డీబీటీ ద్వారా వారి ఖాతాలకు జమ చేసినట్లు చెప్పారు. గురువారం తణుకు రూరల్ మండలం వేల్పూరు గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనలో జన్మభూమి కమిటీల ద్వారా కొందరికే సంక్షేమ పథకాలు అందేవని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికి వారి గడప వద్దకే సంక్షేమ పథకాలను వలంటీర్ల ద్వారా అందజేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ జయమంగళం వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణదేవి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, గ్రామ కమిటీ అధ్యక్షుడు నున్న దుర్గాప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ బండి పార్వతి, ప్రత్యేక అధికారి పీ శ్రీనివాసరావు, ఎంపీడీవో కే కిరణ్‌కుమార్, తహసీల్దార్ పీఎన్‌డీ ప్రసాద్, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అత్తిలి: కెసముద్రపుగట్టులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హాజరైన ప్రజలు



పెంటపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో విద్యార్థులకు వైద్యపరీక్షలు చేస్తున్న దృశ్యం



పెంటపాడు : జగనన్న సురక్ష కార్యక్రమంలో ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్న దృశ్యం

కుంచనపల్లి జగనన్న ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించిన ఆర్డీవో



కుంచనపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో చెన్నయ్య

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని కుంచనపల్లి జగనన్న ఆరోగ్య శిబిరాన్ని ఆర్డీవో చెన్నయ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తనిఖీ చేశారు. తగు సూచనలు, సలహాలు అందజేశారు. శిబిరంలో వైద్యులు వీరవెంకటేష్, రూపాదేవి, టి.సూర్యసుభాషి, టి.గౌతమి, పి.ప్రియలు 1008మందికి వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో డీఐవో డాక్టర్ సుధ, వైఎస్సార్‌సీపీ టి.మోషే, జి.తాతారావు, ఎస్.మురళీ, పంచాయతీ కార్యదర్శి ఆర్‌వీ.బ్రహ్మం, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్‌ఎంలు, ఆశాలు, సచివాలయ సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

30లోగా ఈకేవైసీ చేయించుకోవాలి

పెంటపాడు: ఈనెల 30లోగా రైతులందరూ ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు కట్టుబోయిన కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం పెంటపాడు మండల కార్యాలయం వద్ద వ్యవసాయ, అనుబంధ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ప్రధానంగా సార్వాసాగుకు సంబంధించి రైతులకు ఇబ్బంది లేకుండా చేసుకోవాలన్నారు. సాగునీరు, జింక్ సల్ఫేట్, దాళ్వాకు సన్నదంతో పాటు, ధాన్యం కోసం గన్నీ బ్యాగులు లోటు రాకుండా రైతులకు సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి హైమావతి, వ్యవసాయశాఖ ఏడీఏ పి. మురళీకృష్ణ, ఏవో పార్థసారది, తహసీల్దార్ జీవీ శేషగిరిరావు, ఇరిగేషన్, పశువైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

16 నుంచి డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు

తణుకు టౌన్: పట్టణంలోని చిట్టూరి ఇంద్రయ్య మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరంలో వివిధ కోర్సుల్లో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పి అనిల్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఈనెల 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకూ ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు జీ విజయకుమార్ సెల్ 94408 52728 సంప్రదించాలని కోరారు.

దసరా సెలవుల్లో తరగతులు నిర్వహించవద్దు

తాడేపల్లిగూడెం (టీఓసీ): దసరా సెలవులు సందర్భంగా జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు తరగతులు నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి టి.అప్పలస్వామి డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం ఏఐఎస్‌ఎఫ్ సమితి సమావేశం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. అప్పలస్వామి మాట్లాడుతూ సెలవు రోజులలో పాఠశాలలు నిర్వహిస్తే విద్యాశాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో ఆ బాధ్యత ఏఐఎస్‌ఎఫ్ తీసుకొని తరగతులు నిర్వహించకుండా చూస్తామన్నారు. ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. సొంత భవనం



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి అప్పలస్వామి

ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు డి.పవన్, తేజ్, ప్రణీత్, దిలీప్, మనోజ్ తదితరులు మాట్లాడారు. సభ్యులు పాల్గొన్నారు.

విద్యాప్రమాణాల పెంపునకు ప్రభుత్వం కృషి

తాడేపల్లిగూడెం రూరల్: గురుకుల పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటి సభ్యుడు తెన్నేటి జగజ్జీవన్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆరుగొలను గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ విద్యార్థులకు అందుతున్న భోజనాలు, బోధన, బోధనేతర సదుపాయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై జగజ్జీవన్ మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో విద్యావ్యవస్థ దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆరుగొలను గురుకుల పాఠశాలను అత్యున్నత ఆధునిక బిల్డింగ్‌తో పాటు సాంకేతిక బోధనాంశాలను కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటి సభ్యుడు జగజ్జీవన్

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఆధునీకరించారన్నారు. తాగునీటి సమస్య అధిగమించేందుకు ఆర్వో ప్లాంట్‌ను త్వరలో పూర్తి చేయనున్నామన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం తప్పకుండా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని, పరిసరాలను మరింత పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని కోరారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

నడకతోనే ఆరోగ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని ఎయిర్ స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కేవీ చలం పర్యవేక్షణలో సుబ్బారావుపేట డీఎస్ చెరువు వద్ద నుంచి శుక్రవారం హెల్త్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నడక వల్ల ప్రయోజనాలు వెల్లడించారు. వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి పి.కుమార్ స్వామి, కోశాధికారి పీవీ పరమాత్మ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ
- పెదతాడేపల్లి, పోచమ్మపురం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం

తాడేపల్లిగూడెం రూరల్: అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని పెదతాడేపల్లి, పోచమ్మపురం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించారు. అనంతరం డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ వైఎస్సార్ అధికారం చేపట్టక ముందు ఈ ప్రాంతంలో లక్ష నుంచి 1.30లక్షలు మాత్రమే భూమి విలువ ఉండేదన్నారు. ఈ ప్రాంత రైతుల కోరిక మేరకు లిఫ్ట్ ఇరిగేషన్‌కు కోటి రూపాయలు కట్టి 16 గంటలు ఉచిత కరెంటు ఇచ్చి, భూములను బంగారం చేశారన్నారు. అటువంటి వ్యక్తిని ఈ ప్రాంత రైతులు మర్చిపోవడం విచిత్రంగా ఉందన్నారు. గుండెలపై చేతులు వేసుకుని ఆలోచించాలన్నారు. కుల అభిమానం ఉండటం తప్పు అని అనడం లేదన్నారు. నాడు చంద్రబాబు వ్యవసాయం సుద్ద దండగ అన్నాడని గుర్తు చేశారు. అయితే వైఎస్సార్ వ్యవసాయాన్ని పండగ చేసి చూపించారన్నారు. వైఎస్సార్ ఉచిత విద్యుత్ ఇస్తానంటే కరెంటు తీగలపై బట్టలు ఆరేసుకోవడానికి తప్ప కరెంటు ఉండదని ఎద్దేవా చేశారన్నారు. నాడు ఆయన తీసుకున్న ఉచిత విద్యుత్ సంకల్పం గత 19 ఏళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. ఆయన సంకల్పంతోనే ఇదంతా సాధ్యమైందన్నారు. 2014లో చంద్రబాబు వ్యవసాయ రుణాలు రూ.86వేలు కోట్లు, డ్వాక్రా రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం, బాబు వస్తే జాబు వస్తుందంటూ ప్రజల్ని నమ్మబలికి అధికారంలోకి వచ్చాడన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. అయితే ఆ ఏడాది జూన్‌లో అధికారం చేపడితే ఆగస్టు నెలలో రూ.371 కోట్ల స్కిల్ స్కామ్‌కు శ్రీకారం చుట్టాడని విమర్శించారు. డొల్ల కంపెనీలకు ఈ ధనాన్ని మళ్లించడంతో టర్నోవర్ లేకుండా సొమ్ములు రావడంపై సెబీ దృష్టి సారించిందన్నారు. ఈ విషయాన్ని ఈడీకి రిఫర్ చేసిందన్నారు. దీంతో చంద్రబాబు ఫైల్స్ తగులబెట్టారన్నారు. షాడో ఫైల్స్ ఆధారంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2018లోనే దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు. ఇవే కాకుండా అమరావతి, ఫైబర్ నెట్, విశాఖ భూముల ద్వారా వేల కోట్లు కొద్ది మంది మాత్రమే పంచుకున్నారన్నారు.

ప్రతి కుటుంబంలోని పిల్లలు ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లేందుకు టోఫెల్ పరీక్ష రాయవలసి ఉందని, వారికి క్షేత్ర స్థాయిలోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నత స్థాయి విద్యను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పానుకుమాటి శేషులత, వైస్ ఎంపీపీ కట్టా రంగబాబు, ఎమ్పీటీసీలు మార్లపూడి సుబ్బారావు, నార్ని శంకరరావు, రెడ్డి సూరిబాబు, సొసైటీ చైర్మన్లు పరిమి తులసీదాస్, వెలిశెట్టి నరేంద్రకుమార్, జద్దు హరిబాబు, ఎంపీడీవో ఎం.విశ్వనాథ్, పీఆర్ డీఈ వీఎస్.వేణుగోపాల్, ఏపీఎం జీవీకేడీఎం.లక్ష్మి, ఎంఈవో పీఎంకే.జ్యోతి, హౌసింగ్ ఏఈ వైవి.వెంకట్రావు, పంచాయతీ ఈవో టి.రవిచంద్ర, బి.ఫణికుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఆర్.శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ నాయకులు ముప్పిడి సంపత్‌కుమార్, నూనె రాధాకుమారి, ఆలపాటి కాశీవిశ్వనాథం, కారింకి వీర్రాజు, పాలకోడేటి సురేష్, మద్దుకూరి రామావతారం, పసుమర్తి మునీంద్ర, సత్తి రాధాకృష్ణ, ములకాల రాంబాబు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట

- రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు
- ముద్దాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం

తణుకు టౌన్: రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. గురువారం తణుకు రూరల్ మండలం ముద్దాపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముద్దాపురం గ్రామంలో గత నాలుగు సంవత్సరాల కాలంలో రూ. 16 కోట్ల విలువైన సంక్షేమ పథకాలు అందించామన్నారు. అదే గత ప్రభుత్వం కాలంలో రూ. 16 లక్షల 14 వేలను మాత్రమే అందించారని చెప్పారు. తమ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో పార్టీలను, కులాల చూడకుండా అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో వలంటీర్ల ద్వారా ఎలాంటి అవినీతి లేకుండా మహిళలకు వారికి అవసరమైన పథకాలను గుర్తించి వారికి అందించేలా కృషి చేస్తున్నామన్నారు. గతంలో జన్మభూమి కమిటీల ద్వారా తెలుగుదేశం పార్టీ వారికే పథకాలు ఇచ్చేవారని చెప్పారు. గత తెలుగుదేశంపార్టీ పాలనలో ఇలాంటి పథకాలు వున్నాయా? అన్ని ప్రశ్నించారు. ఈసందర్భంగా గ్రామ ప్రదాన కూడళ్లలో గ్రామంలో ఇప్పటి వరకూ వివిధ పథకాలు పొందిన లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించారు. దువ్వ –ముద్దాపురం– కోనాల ఆర్ అండ్ బీ రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభిస్తారని చెప్పారు. గ్రామంలో సీసీ రోడ్డు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ పెంద్ర వీరయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణదేవి, ఎంపీపీ రుద్ర ధనరాజు, గ్రామ సర్పంచ్ మజ్జి పద్మ, సొసైటీ అధ్యక్షుడు సైదు త్రిమూర్తులు, ఎంపీటీసీ సభురాలు కామన కృష్ణవేణి, మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు తుమ్మగంటి నాగ సత్యనారాయణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనందకుమార్, నాయకులు ముళ్లపూడి బాబూరావు, ముళ్లపూడి వెంకట సుబ్బారావు, ఎంపీడీవో కె కిరణ్‌కుమార్, వివిధ శాఖల అదికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తణుకు రూరల్ మండలం ముద్దాపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు